# ఎంత చెట్టుకి అంత గాలి

**కథానిక**

శ్రీమతి బెహరా సాహితి

"అయిదో నెల వచ్చిందనుకుంటాను" అంది సుమతి ముద్దుగా పిల్లవాడి బుగ్గలు పుణికి.

"ఊఁ! క్రిందటి వారమే వచ్చింది అయిదో నెల వస్తే గాని పంపరుగా. అప్పటికీ మా అమ్మకి బెంగే, ఎలా చేసుకుంటావో ఏమోనని తెగ గొడవ పెట్టింది. నీళ్లలో ఎక్కువ నానద్దని, చలిగాలిలో తిరగొద్దని. బాబుని డాక్టరుకి చూపిస్తూ వుండమని. ఒకటి కాదనుకో . . . ఓ పెద్ద లిస్టే" నవ్వింది గొప్పగా సులోచన తల్లి ప్రేమ తల్చుకుని.

"పెద్ద వాళ్ల కంతే." పొడిగా అని, తన పరిస్థితిని తల్చుకుని చిన్నబుచ్చుకుంది సుమతి లోలోపలే. తన తల్లి లాటి జాగ్రత్తలు చెప్పదు. చెప్పలేదు కూడాను! తనకి నీళ్లలో తడవక పోతే జరగదు చలికి బయపడితే ఎలా? గడగడలాడే చలిలో లేచి చంటి పిల్లవాడ్ని భర్తకి చూడమని అప్పగించి పాలకి వెళ్ళాలి తను. ఇంట్లో వంట మనిషి, పని మనిషి అన్నీ తనే. "కార్యేషు దాసీ" అంటూ పూర్వం చెప్పిన భార్యా విధుల్లో మరో నాలుగు చేర్చుకుని, తను దశావతారాలూ ఎత్తాలి. అతి సామాన్యమైన మధ్య తరగతి గృహిణికి సులోచనలా సుకుమారాలెలా సాగుతాయి?

"అన్నట్లు మీరు నెల పిల్లాన్నే తీసుకొని వచ్చేసినట్లుంది కదూ? అబ్బ ఎలా చేసుకున్నారో గాని బలే కష్టం బాబూ!" భుజాలెగరేసి, కళ్లు తిప్పుతూ అంది సులోచన. ఆమె భర్త ఇంజనీరు. నెలకి వెయ్యి పైనే కళ్లజూస్తాడు.

"ఏం చేస్తాం? కష్టమైనా, సుఖమైనా. . . సాగితేనే . .

"ఏమో బాబూ!. " మా అమ్మయితే నన్ను మంచం దిగనియ్యలేదు నెల లోపల. తరువాత కూడా, హాలు దాటితే బయటికి రాలేదు. పొరపాటున చన్నీళ్లు తగిల్తే కొంప మునిగినంత గాబరా పడేది, చంటివాడి పనంతా పని మనిషి చూసుకొనేది. అందుకే, ఈ వూర్లో మళ్లీ దొరుకుతారో లేదోనని, అక్కడి నుంచే పిల్లని తెచ్చుకున్నాను."

"మంచి పని చేసారు." ముక్తసరిగా అంది సుమతి.

## ఆవలి వైపు

కలచవీడు మురళీధర్

ఆకాశపు తెరని తొలగించి అవని
ఆవలి వైపు చూస్తే కనిపించేదెవరు?
గుండె లోతులు తరచి తరచి
గొంతు గిలకని చప్పుడు చేస్తూ
అనుభూతుల్ని చేదుకొనే
అప్సరసలా ?

విరిగిన మనసులతో ఎండిన
డొక్కలతో
అతుకుల గతుకుల
బతుకులు బ్రతికే నిర్భాగ్యులా ?

అవని కళ్లు విప్పదు.
అంతరంగంలో కల్లోలం తప్పదు.

చంటి పిల్లవాడు కేర్ మన్నాడు.

"ఏవిరా అప్పుడే లేచావూ? వీడి కిప్పుడే ఎంత షోకనుకున్నారూ? తల క్రింద ఓ చిన్న తలగడా పెట్టాను చూశారా? ఆ మాత్రం ఎత్తు లేకపోతే పడుకోడు. పక్క కూడా మెత్తగా వుండాలి" అంటూ పసివాడ్ని ఎత్తుకుని తీసుకొచ్చి, ముద్దులాడుతూ కూర్చుంది. మెత్తని, దూది పరుపు, పైన ఫాన్, పళ్ల రసం.

అదృష్టవంతుడు. తన బాబు ప్రసాద్‌కీ యీ అదృష్టం రాసి వుంటే, తన కడుపున ఎందుకు పడతాడు? చీకటి గూభ్యం, నులక మంచం మీద ఓ పాత చీర వేసి, పడుకో బెట్టేది తను. పాలే సరిగా అమరక యిబ్బంది పడేవారు, పళ్ల రసాలివ్వ గలదా? సుమతి ముఖంలో భావాలని చూసి, సులోచనకి గర్వంగా అనిపించింది. తృప్తిగానూ ఫీలయింది.

"వెళ్తానండీ, బాబు స్కూలునుంచి వచ్చే వేళయింది." ఇంతలో ఇంటి బయట కారు హారన్ వినిపించింది. "ఎవరూ?" అంటూ ఇద్దరూ బయట కొచ్చారు. ఎండలో పట్టు చీర, ఒంటి నిండా నగలు ధగధగ లాడుతుంటే మెరుపు మెరిసినట్లు, మేఘంలాంటి నల్ల కారులోంచి దిగింది ధనలక్ష్మి. సులోచన మొహం విప్పారింది సంతోషంతో.

"రండి, రండి" సంభ్రమంగా ఆహ్వానించింది. డ్రయివరు తనూ దిగి, గేటు తీశాడు. సుమతి మెల్లగా అడిగింది "ఎవరావిడ" అని.

"అయ్యో! తెలీయదూ! కోటీశ్వరులు నిరంజనరావు గారి భార్య." గొప్పగా అన్ని, అతిశయంగా చూసింది. "చూశారా ఆవిడ మా యింటి కొచ్చింది" అన్నట్లు.

"మిమ్మల్ని పేరంటం పిలవాలని వచ్చాను" అంటూ గబ గబ ధనలక్ష్మి మెట్లెక్కింది.

"రండి, రండి. లోపలికి రండి ఏవిటి విశేషం?" మర్యాదగా, అణకువగా ఆహ్వానించింది సులోచన. కుర్చీ చూపించింది.

"కూర్చోనండీ. మళ్ళీ టైమవు తుంది" అంటూనే కుర్చీలో చతికిల బడింది. "అబ్బ! ఏం ఎండరా బాబూ! రేపే ఫంక్షనేమో హడావుడై పోయింది. మా మనవడికి రేపు బారసాల. అదీ విశేషం."

"అలాగా! విన్నాను బాబుపుట్టాడని మీ నిర్మలకి. ఐతే పేరేం పెడతారో?"

"వాళ్ల తాతగారి పేరే." నవ్విందావిడ.

"కాఫీ తెస్తానుండండి" అంటూ లోపలి కెళ్ళబోయింది సులోచన.

## ఆత్మావలోకనం

### రాధేయ

ధనుష్టంకారంతో
రక్తాభిషేకం చేసుకున్న
రాజులు గతించారు
నాటి రాజభవనాలన్నీ
శ్మశాన వాటికలు కాగా
శిధిల రధాలనూ
బీటలు వారిన నందనవనాలనూ
శేషంగా చూసుకుంటూ
గతాన్ని ఆత్మావలోకనం
చేసుకొంటున్నాడు
మానవుడు
భావి తరాన్ని ఉజ్వలంగా
భావించే అభ్యుదయ మానవుడు.

"అబ్బెబ్బే! అదేం వద్దండీ! మంచి నీళ్ళు యివ్వండి చాలు," అంటూ పసివాడి దగ్గరగా వెళ్ళి, "మీ అబ్బాయా?" అని అక్కడే నిల్చున్న సుమతితో చెప్పడం మొదలెట్టింది గల గలా: "అబ్బో! మా నిర్మల కొడుకైతేనా. ఇలా ఈ పరుపు మీద పడుకో బెడితే, ఓ నిముష ముంటాడా? ఈ ఫాన్ గాలి వేడి బాబూ, ఒక్కనిముషం ఎయిర్ కండీషన్డ్ గదిలోంచి బయటకు రాదు మా నిర్మల పిల్లవాడితో పాటు. డన్‌లప్ పరుపు తప్పితే మరోటి పనికి రాదనుకోండి, వేలెడంత వున్నాడో లేడో గాని వెధవ. ఆపిల్ జూస్ సొక్కదండీ. వాడికది పట్టడానికి, ఇద్దరు ఆయాలూ డ్యాన్స్ చేయవలసిందే," అంటూ ఫెళ ఫెళా నవ్విందావిడ.

"ఇదిగోనండీ మంచి నీళ్ళు" అంటూ అందించింది సులోచన. ఆమె మొహంలో ప్రసన్నత మాయమై పోవడం గమనించి, చిన్నగా నవ్వు కుంది సుమతి.

కొద్దిగా తాగి "ఓ ! మర్చేపోయాను అసలెవరింట్లోనూ మంచినీళ్ళడగను నేను. ఇదే ఇబ్బంది" అంటూ టక్కున గ్లాసు ప్రక్కన పెట్టిందావిడ.

అదేమిటండీ అంటూ ఇద్దరూ ఒక్కసారే అడిగారు.

"అదేనమ్మా! ఫ్రిజ్ నీళ్ళు తప్ప – ఈ నీళ్ళు గొంతు దిగవు. వస్తానూ! టైమవుతోంది" అంటూ బొట్టు పెట్టి చరచరా నడిచింది ధనలక్ష్మి.

కారుదాకా సాగనంపారు.

"నిర్మల అయితే భర్త దగ్గరికి వెళ్లి పోతుందేమిటండీ బారసాల కాగానే!" అడిగింది సులోచన, ధనలక్ష్మి కారులో కాలు పెడుతుండగా.

"అమ్మో! అప్పుడే పంపడమే. ఇంకా పిల్లవాడికి బారసాలేగా! నక్షత్రం మంచిది కాదని, అయిదో నెలలో చెయ్యవలసి వచ్చింది. అంతే. పిల్లవాడికి నడక వస్తేగాని, నిర్మలని పంపను. ఎంత ఆయాలున్నా పిల్లవాడి జాగ్రత్త చూసుకోవాలిగా, వస్తానమ్మా. రండి పేరంటానికి తప్పకుండాను. పోనీ డ్రయివర్!"

"వెధవ గొప్ప" అన్న సులోచన మాట విరుపు; కిసుక్కుమన్న సుమతి నవ్వూ అన్నీ కూడా ఆ కారు రొదలో కలిసి పోయాయి.

## తూర్పును పొదిగే పక్షి! . . . దస్తగిర్

తీగను మీటగానే –
మనస్సు తెగింది.
భావం పగిలి తీయని బాధ
బ్రతుకు రెప్పలనుండి రాలుతూంది
వెచ్చని కన్నీటి బొట్లుగా!
నా కళ్ళలోని రెటీనాపై –
ప్రతిఫలిస్తున్నాయి
చుట్టూ కదలాడే నీడలు!
ఇక్కడి దారులన్నీ పుష్పిస్తున్నాయి
పోరాడే పాదాలను నెత్తుటి మరకలుగా.
దూరంనుండి హోరున
వినవచ్చే నినాదాలు
కెరటాల్లా నా ముఖాన్ని కొట్టుకొని
ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి!
నాగొంతు చిగిర్చిన సంఘీభావంఏరుకొని
పక్షిలాంటి పాట –
రివ్వున ఎగిరిపోతూంది
రాగం రెక్కలు విప్పుకొని
గగనం తీరాలకు
తూర్పును పొదగాలని!!